
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 205 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.19.02.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రపంచ పరిరక్షణకు గ్రీన్ఎనర్జీ కీలకమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రీన్ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్టు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో దీన్ని ప్రోత్స హిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో 30 లక్షలకుపైగా పంప్‌సెట్లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్య మన్నారు. మహారాష్ట్ర ముంబయి బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఆ ప్రభుత్వం నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిరశక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలను కొనసాగిస్తున్నామన్నారు. హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్‌జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పునరుద్ఘాటించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా తాము కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని తెలిపారు. వచ్చే ఐదేండ్లలో కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం తర్వాత తొలి నాలుగు దశాబ్దాల్లో విద్యావ్యవస్థ, నీటిపారుదల రంగాలు ప్రాధాన్యతాంశాలుగా ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నుంచి ఐఐటీ, ఐఐఎం, ఐఐఎస్సీ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. విద్యుత్, సాగునీటికి భారీ ఆనకట్టలను నిర్మించి రైతుల పొలాలను నీటితో అనుసంధానించామని తెలిపారు.

భారత్‌లో వేగంగా సేవారంగం విస్తరణ

1991 నుంచి 2020 వరకు లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ సంస్కరణలతో భారత్ సేవా రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదిగిందని సీఎం వివరించారు. టెలికాం, సాఫ్ట్‌వేర్ విప్లవంతో పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ సాధ్యమైందన్నారు. భారత నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ కేంద్రాల్లో విజయాలను సాధించారని తెలిపారు. 1991 తర్వాత గ్లోబల్ సాఫ్ట్‌వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్‌ను ఎంచుకున్నాయన్నారు. అందుకే ప్రపంచంలో అత్యధిక గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు మన దేశంలో ఉన్నాయన్నారు. 1990 నాటికి భారత్ ఆహార కొరత నుంచి ఆహార భద్రత సాధించిందని చెప్పారు. దీంతో ప్రజల జీవిత కాలం పెరిగిందని చెప్పారు. దేశంలోని ఇంజినీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు ప్రపంచ వ్యాప్తంగా అత్యుత్తమంగా గుర్తింపు పొందే విధంగా అభివృద్ధి సాధించిందని వివరించారు.

2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ




రాష్ట్ర జీడీపీని 200 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడం లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. భవిష్యత్తు అభివృద్ధికి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, వనరులు, ఉపాధి ప్రధాన స్తంభాలుగా నిలుస్తాయన్నారు. రాష్ట్రాభివృద్ధికి రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా విభజించినట్టు సీఎం వివరించారు. హైదరాబాద్‌ను 160 కి.మీ. పొడవైన ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్)గా ప్రకటించగా, ఓఆర్ఆర్ 360 కి.మీ.ల రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) మధ్య ప్రాంతాన్ని ప్యూర్ జోన్‌గా రూపొందించి తయారీ రంగానికి నిర్దేశించినట్లు చెప్పారు. తయారీ రంగంలో చైనాకు ప్రత్యామ్నాయంగా తెలంగాణను నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

రాష్ట్రంలో రోజుకు 16,610 మెగావాట్ల విద్యుత్ వినియోగం

రాష్ట్రంలో రోజుకు సగటున 16,610 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరుగుతోందని సీఎం తెలిపారు. గత ఏడాది గరిష్ట డిమాండ్ 17,162 మెగావాట్లు నమోదైందని, ఈ ఏడాది 19,000 మెగావాట్లను దాటుతుందని అన్నారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంతో గరిష్ట డిమాండ్ 34,000 మెగావాట్లకు చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నేటి నుంచి రంజాన్ ఉపవాసాలు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: పవిత్ర రంజాన్ మాసం నెలవంక బుధవారం కనిపించింది. గురువారం నుంచి ముస్లింలు నెలరోజుల పాటు ఉపవాసాలు చేపట్టనున్నారు. బుధవారం ప్రత్యేక ప్రార్థనలు (తరావీ నమాజ్) చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదర సోదరీ మణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర మాసంలో ముస్లింలు ఆచరించే ఉపవాస దీక్షలు, ప్రార్థనలు ఆధ్యాత్మికతను పెంపొందించడంతో పాటు క్రమశిక్షణను పెంచుతాయన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని సీఎం తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసాన్ని సంతోషంగా జరుపుకుని, అల్లా దీవెనలు పొందాలని ఆకాంక్షించారు.

## రిటైర్డ్ సీపీఎస్ ఉద్యోగులకు ఉచిత ఆరోగ్య బీమా కల్పించాలి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో రిటైర్డ్ సీపీఎస్ ఉద్యోగులకు ఈహెచ్ఎస్ అమలుపై స్పష్టత కరువైందని టీఎస్‌సీపీఎస్ఈయూ ఆందోళన వ్యక్తం చేసింది. వారి నుంచి ప్రతినెలా 1.5 శాతం చందా వసూలు చేయడం అసాధ్యమని తెలిపింది. రిటైర్డ్ సీపీఎస్ ఉద్యోగులకు ఉచిత ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె రామకృష్ణారావును బుధవారం టీఎస్‌సీపీఎస్ఈయూ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్ కలిసి రాష్ట్రంలోని 2.5 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల ఈహెచ్ఎస్‌పై వినతిపత్రం అందజేశారు.

రాష్ట్రంలో ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) బలోపేతం కోసం ఉద్యోగులు, పెన్షనర్ల మూల వేతనం నుంచి 1.5 శాతం చందా వసూలు చేయాలన్న ప్రభుత్వ ప్రతిపాదనపై స్పష్టత లేదని తెలిపారు. దీనివల్ల ఇప్పటివరకు రిటైర్డ్ అయిన 2,316 మందితోపాటు సీపీఎస్ ఉద్యోగులు కూడా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. అనంతరం స్థితప్రజ్ఞ మాట్లాడుతూ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్) పెన్షనర్లకు, సీపీఎస్ రిటైర్డ్ ఉద్యోగులకు ఉన్న సాంకేతిక వ్యత్యాసాన్ని ప్రభుత్వం గమనించాలని కోరారు. సీపీఎస్ ఉద్యోగికి రిటైర్ ఐయ్యాక ప్రభుత్వానికి సంబంధం ఉండదని చెప్పారు. పెన్షనర్ ఐడీ ఉండబోదని వివరించారు.

ఓపీఎస్ పెన్షనర్లకు ప్రభుత్వం ట్రెజరీ (ఐఎఫ్ఎంఐఎస్) ద్వారా పెన్షన్ చెల్లిస్తుందనీ, వారి పెన్షన్ నుంచి 1.5 శాతం ఈహెచ్ఎస్ చందా మినహాయించడం సాధ్యమవుతుందని చెప్పారు. కానీ 2004, సెప్టెంబర్ ఒకటి తర్వాత ఉద్యోగంలో చేరి రిటైర్ అయిన సీపీఎస్ ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి పెన్షన్ రాదని అన్నారు. వారి పెన్షన్ షేర్ మార్కెట్ విలువ ఆధారంగా పీఎఫ్ఆర్‌డీఏ నియమించిన ప్రయివేట్ ఏజెన్సీల నుంచి వస్తుందని చెప్పారు.

## బాల్క సుమన్ అరెస్టుపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది పూర్తిగా అక్రమ అరెస్ట్ అని, కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న అధికార దుర్వినియోగానికి పరాకాష్ఠ అని ఆయన మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని అడ్డదారుల్లో కైవసం చేసుకోవాలన్న దుర్మార్గపు ఆలోచనతోనే కాంగ్రెస్ ఈ కుట్రకు తెరలేపిందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం ఇంతటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజల ఆశీర్వాదంతో



బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న ఈ దుర్మార్గాలన్నింటికీ వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి వస్తుందని కేటీఆర్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తుంచుకుంటే మంచిదని పేర్కొన్నారు.

## గెలుపు ప్రజల సానుకూలతకు నిదర్శనం





హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:రాష్ట్రంలో 94 మున్సిపాల్టీల్లో కాంగ్రెస్ గెలుపు తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పట్ల ప్రజల సానుకూలతకు నిదర్శనమని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్‌లో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం లేదని స్పష్టమైందన్నారు. గురువారం సమావేశంలో అన్ని రాష్ట్రాల్లో పార్టీ నిర్మాణం, సంక్షేమంపై ఏఐసీసీ సమీక్షిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలంగా ఉందని స్థానిక సంస్థల ఎన్నికలు నిరూపించాయని తెలిపారు. తమ పార్టీ 87.5 శాతం టికెట్లను ఎస్సీ, ఎస్టీ, బీసీలకిచ్చిందనీ, 67 శాతం వార్డు మెంబర్లుగా బీసీలు గెలిచారని గుర్తుచేశారు. సర్వేల ఆధారంగా కౌన్సిలర్ల ఎంపిక, మున్సిపల్ ఛైర్మెన్ల ఎంపిక జరిగిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అర్థం చేసుకోవాలన్నారు. మంత్రివర్గంపై పీసీసీ జోక్యం ఉండదని చెప్పారు. నిజామాబాద్‌లో ఎంఐఎం అభ్యర్థులపై కాంగ్రెస్ 5 సీట్లలో గెలిచిందనీ, అక్కడ మేయర్ దక్కించుకుంటే అభివృద్ధి జరుగుతుందని కార్పొరేటర్లు పొత్తు దిశగా ఆలోచించారని తెలిపారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎక్కడ?

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: భూమి లేని వ్యవసాయ కూలీల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకం మూణ్ణాళ్ళ ముచ్చటగానే మిగిలిపోయింది. 2025 జనవరి 26న సర్కార్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. అర్హులైన వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయాన్ని రెండు విడతలుగా వారి ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. దీన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడానికి అప్పట్లో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను సాకుగా చూ పారు. ఎలక్షన్‌కోడ్ లేని ఉమ్మడి రంగారెడ్డి, మహ బూబ్‌నగర్ జిల్లాల్లో అమలు చేస్తున్నట్టు ప్రకటిం చారు. ఆ రెండు జిల్లాల్లో 83,887 మంది లబ్ధిదారు లకు తొలి విడతగా ఒక్కొక్కరి ఖాతాలో రూ.6వేలు చొప్పున రూ.50.33 కోట్లను జమ చేశారు. ఆ తర్వాత ఎమ్మెల్సీ ఎన్నికలు అయిపోయి ఏడాది దాటినా పథకాన్ని రాష్ట్రం మొత్తానికి విస్తరింప చేయలేదు. రెండో విడతగా లబ్ధిదారులకు ఇవ్వాల్సిన మరో రూ.6వేలను కూడా నిలుపుదల చేశారు.

ఉపాధి పనిదినాలకు ముడి

ఆత్మీయ భరోసా లబ్ధిదారుల




ఎంపికను ఉపాధి హామీ చట్టానికి ముడిపెట్టడంతో భవిష్యత్‌లో వీరి సంఖ్య మరింతగా తగ్గే అవకాశం ఉంది. ఉపాధి చట్టానికి కేంద్ర ప్రభుత్వం గణనీయంగా నిధుల్ని తగ్గించడంతో సహజంగానే లబ్ధిదారుల సంఖ్య తగ్గిపోతుందని భావిస్తున్నారు. కేంద్రం ఇప్పటికే మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎమ్‌జీఎన్ఆర్ఈజీఏ) పేరును 'వికసిత్ భారత్ -- గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)' (వీబీ–జీ రామ్‌జీ) పేరుతో మొత్తం చట్టాన్నే స్కీంగా మార్చేసిన విషయం తెలిసిందే. దీనిప్రకారం కేంద్రం కేటాయించిన నిధుల మేరకే పనుల్ని చేపట్టాలి తప్ప, గ్రామీణ అవసరాల రీత్యా అదనపు పనులు చేయడానికి వీల్లేకుండా నిబంధనల్ని రూపొందించారు.

2005 చట్టం ప్రకారం ఉపాధి హామీ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ యంత్రాలను వినియోగించ కూడదు. కానీ మోడీ ప్రభుత్వం ఇప్పుడు యంత్రాల వినియోగానికి అనుమతులు ఇస్తూ నిర్ణయం తీసుకుంది. ఫలితంగా ఉపాధి హామీ కూలీల సంఖ్య తగ్గుతుందని చెప్తున్నారు. గతేడాది రాష్ట్రంలో 12.5 కోట్ల పనిదినాలు కల్పించగా, ఈ ఏడాది కేవలం 7.5 కోట్ల పని దినాలు మాత్రమే జరిగాయి. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని దీనికి లింక్ పెట్టడంతో పాలనాపరంగా అనేక చిక్కులు వస్తున్నాయని అధికారులు చెప్తున్నారు.

## జైలునుంచి విడుదలైన ఐబొమ్మ రవి




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: తెలుగు సినిమా పైరసీకి కేంద్రంగా మారిన 'ఐబొమ్మ' వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమంది రవి నేడు చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యాడు. పైరసీ కేసులో అరెస్టయిన రవికి తెలంగాణ హైకోర్టు మంగళవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయడం తెలిసిందే.తెలుగు సినిమాలను పైరసీ చేస్తూ వెబ్‌సైట్‌లో అక్రమంగా అప్‌లోడ్ చేస్తున్నారన్న ఆరోపణలపై సైబర్ క్రైమ్ పోలీసులు మూడు నెలల క్రితం, గత నవంబరులో రవిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. విదేశాల నుంచి వెబ్‌సైట్‌ను నడుపుతూ, బెట్టింగ్ యాప్‌ల ద్వారా కోట్ల రూపాయలు ఆర్జించినట్లు దర్యాప్తులో పోలీసులు గుర్తించారు. ఈ పైరసీ వల్ల తెలుగు చిత్ర పరిశ్రమకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లినట్లు ఫిర్యాదులు అందాయి.

# సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు




సంతు సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 18 అమృత్ తెలంగాణ బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సేవాలాల్ జయంతి ఏర్పాట్లపై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 20వ తేదీన ఖానాపూర్ పట్టణంలో నిర్వహించనున్న జయంతి వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. జయంతి వేడుకలకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరవుతారని దృష్టిలో ఉంచుకొని తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ తదితర మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. వేడుకల ప్రదేశంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఉత్సవాలకు హాజరయ్యే ప్రజల రాకపోకలకు అవసరమైన రవాణా సౌకర్యం కల్పించడంతో పాటు, వాహనాల పార్కింగ్‌కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, అగ్నిమాపక సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని సూచించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలకు భోజన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. సేవాలాల్ జయంతి సందర్భంగా నిర్వహించే ర్యాలీకి కూడా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డిఓ రత్న కళ్యాణి, వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, తహసిల్దార్ సుజాత, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,గిరిజనాభివృద్ధి శాఖఅధికారులు,ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



పాల్గొన్న అధికారులు

# జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆదిలాబాద్ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ అనూష - సతీష్ బండారి డీసీసీ డా నరేష్ జాదవ్



జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్మన్ బండారి అనుష సతీష్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి నూతన మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన అనూష – సతీష్ బండారి డిసిసి డా నరేష్ జాదవ్ తో కలిసి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది . ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనుష సతీష్ ని కలెక్టర్ కి పరిచయం చేసిన డాక్టర్ నరేష్ జాదవ్ ఆదిలాబాద్ పట్టణ అభివృద్ధి కై భవిష్యత్తు కార్యక్రమాలపై కలెక్టర్ తో చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య , మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్ , తొడసం దౌలత్ రావు గుడి హత్నూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్యాల కరుణాకర్ , జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పరమేశ్వర్ ,జాదవ్ శ్రవణ్ నాయక్ , జాదవ్ రాదేశ్యామ్ రాజేశ్వర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అటవీ ప్రాంత ప్రజలందరికీ మెరుగైన మౌలిక వసతులు : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్. అధికారులను ఆదేశించారు



అటవీ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 18 అమృత్ తెలంగాణ బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి అటవీ కమిటీ (ఖాజ) సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ, గిరిజన ప్రాంతాల ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులు, ప్రాజెక్టులకు అటవీ శాఖ అధికారులు సమన్వయంతో సహకరించాలని కోరారు. మెరుగైన రోడ్లు, రవాణా సౌకర్యాల ద్వారా మండల, జిల్లా కేంద్రాలకు కనెక్టివిటీ పెరిగి, అటవీ ప్రాంత ప్రజల సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అభివృద్ధి పనులకు అవసరమైన శాఖాపరమైన అనుమతులను వీలైనంత త్వరగా మంజూరు చేయాలని సంబంధిత అటవీ అధికారులకు సూచించారు. రవాణా, విద్య, వైద్యం తదితర మౌలిక సదుపాయాల విస్తరణ ద్వారా అటవీ ప్రాంతాల్లో నివసించే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డీఓ రత్నకళ్యాణి, రెవెన్యూ, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ట్రస్ట్ చైర్మెన్



శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్



నిర్మల్ జిల్లా ముధోల్ ఫిబ్రవరి 18 అమృత్ తెలంగాణ ముధోల్ నియోజక వర్గం తిమ్మాపూర్ గ్రామంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి యొక్క విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది దీనికి గ్రామస్థుల ఆహ్వానం మెరకు ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లె మోహనరావు పటిల్, హాజరు అయి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. అదే విధంగా ఆయన మాట్లాడుతూ యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ అడుగుజాడల్లో నడవాలి యువత శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత చరిత్రను తెలుసుకోవాలని ప్రజా ట్రస్ట్ చైర్మన్ అన్నారు శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొని పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. యువత ఆ శివాజీ మహారాజ్ అడుగుజాడల్లో నడవాలని హిందూ సామ్రాజ్యాన్ని ముందుకు నడపాలని యువతకు సందేశం ఇచ్చారు. వీరితో పాటు మాజీ ఎంపీపీ వర్యులు సుభాష్ పటిల్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ డెవలప్మెంట్ మెంబర్ మనోజ్ పాపిన్వార్ గారు, తదితర సహచర నాయకులు, గ్రామస్థులు, పాల్గొనడం జరిగింది.

# రాష్ట్రస్థాయి క్రీడల్లో ఆదిలాబాద్ చిన్నారుల ప్రభంజనం -అభినందించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా నిర్వహించిన రాష్ట్రస్థాయి ప్రత్యేక అవసరాలు గల పిల్లల ఆటల పోటీల్లో ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి, ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకోవడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఈ నెల 17న జరిగిన ఈ పోటీల కోసం జిల్లా నుంచి 26 మంది విద్యార్థులు హైదరాబాద్‌కు వెళ్లగా, వారు పాల్గొన్న దాదాపు అన్ని విభాగాల్లోనూ సత్తా చాటారు. ఈ నెల 16వ తేదీన జిల్లా కలెక్టర్ స్వయంగా జెండా ఊపి ప్రత్యేక బస్సులో ఈ క్రీడాకారులను హైదరాబాద్‌కు పంపించిన విషయం తెలిసిందే.

మన జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవాలని కలెక్టర్ గారు ఆకాంక్షించగా, దానికి తగ్గట్టుగానే విద్యార్థులు క్రమశిక్షణతో ఆడి విజేతలుగా నిలిచారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వివిధ క్రీడా విభాగాల్లో ఆదిలాబాద్ విద్యార్థులు పట్టుదలతో పోరాడి ఏకంగా 35 బహుమతులను తమ ఖాతాలో వేసుకున్నారు. అత్యధిక పాయింట్లతో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచి, జిల్లా కీర్తిని రాష్ట్ర రాజధానిలో చాటారు. ఈ విజయం పట్ల జిల్లా కలెక్టర్ ఉప్కం తిరుపతి, బోధన సిబ్బంది రాజన్న, పుష్పవాణి, అశోక్, విద్యార్థులకు అభినందనలు తెలియజేయగా, ప్రత్యేక



పాఠశాలల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# త్వరలో వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణం

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 18. అమృత్ తెలంగాణ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల హామీల ప్రకారం వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణం త్వరలో కల్పిస్తామని, ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ , స్పందన దివ్యాంగుల జిల్లా ప్రధాన కార్యదర్శి సాక్ పెల్లి సురేందర్ అన్నారు. బుధవారం నిర్మల్ సోషల్ మీడియా కార్యాలయంలో మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర వికలాంగుల సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య దృష్టికి తీసుకెళ్లామని వారు సానుకూలంగా స్పందించారన్నారు. అలాగే దివ్యాంగులకు 6000? రూపాయలు పెన్షన్ కూడా వెంటనే మంజూరు అవుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వికలాంగుల అభివృద్ధికి కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. ఇందులో జిల్లా అధ్యక్షులు ఇసాక్ అలీ ఉన్నారు.




వికలాంగుల సంఘ నాయకులు

# ఎన్నికల సమయంలో కుట్రలు, కుతంత్రాలు చేసినట్లు ఆదిలాబాద్ అభివృద్ధిలో ఎలాంటి విభేదాలు లేకుండా అన్ని రాజకీయ పక్షాలు కలిసి అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పిలుపునిచ్చారు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ బుధవారం ఎంపీ గోడం నగేష్ తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు... జిల్లా అభివృద్ధిలో కుట్రలు చేస్తే దానికి పర్యావసనం మరో విధంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు సంతోషకరమైన వార్త అని, ఎయిర్పోర్ట్ కోసం మాస్టర్ ప్లాన్ అప్రూవల్ కావడం జరిగిందన్నారు. ఈ మాస్టర్ పాన్లో చిన్న చిన్న మార్పులు చేసి త్వరలో ల్యాండ్ ఆక్టివేషన్ కార్యక్రమాన్ని సైతం చేపట్టడం జరుగుతుందన్నారు. ఏర్పాటుకు అనుసంధానంగా ఆదిలాబాద్ జిల్లాలో మరో 10 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు ఈ అభివృద్ధికి రాజకీయ పక్షాలు సహకరించాలని ఆయన కోరారు. జిల్లా అభివృద్ధి లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని ఆయన పిలుపునిచ్చారు.. కార్యక్రమంలో నాయకులు జోగు రవి. లాలా మున్నా. పోశాలు. హనుమాన్లు. గంటా జీవన్ కృష్ణ యాదవ్ . రాకేష్. రాజు తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు 'దేయ' ఫౌండేషన్ ప్రత్యేక తరగతులు: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రాథమిక స్థాయిలోనే సబ్జెక్టులపై పట్టు సాధించేలా 'దేయ లెర్నింగ్ సొల్యూషన్స్' సమన్వయంతో ప్రత్యేక ఫౌండేషన్ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో దేయ లెర్నింగ్ సొల్యూషన్స్ టీమ్ ప్రతినిధులకు ఆయన అవగాహన ఒప్పందం (వీశీఖ) అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని 8వ తరగతి విద్యార్థులకు గణితం, ఆంగ్ల భాషల్లో నైపుణ్యాభివృద్ధి కోసం ప్రత్యేక బోధన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ బోధన కార్యక్రమం 8 నెలల పాటు కొనసాగుతుందని, విద్యార్థులకు ప్రత్యక్ష, డిజిటల్ పద్ధతుల్లో తరగతులు నిర్వహిస్తారని చెప్పారు. జిల్లాలోని 7 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఐటీడీఏ పరిధిలోని 3 ఆశ్రమ పాఠశాలల్లో ఈ పైలట్ ప్రాజెక్టును అమలు చేయనున్నట్లు వివరించారు. ఈ నెల 25వ తేదీన కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మట్, ఇంచార్జి డీఈఓ ఎస్. రాజేశ్వర్, అకడమిక్ మానిటరింగ్ అధికారి అజయ్, దేయ సంస్థ ప్రతినిధి ప్రణవి తదితరులు పాల్గొన్నారు.



# సంత్ సేవాలాల్ మార్గంలో నడవాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



హాజరైన ప్రజలు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి బంజారా జాతి ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని రాంలీలా మైదానంలో బుధవారం నిర్వహించిన 287వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సేవాలాల్ చిత్రపటానికి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ ఒక వర్గానికే పరిమితం కాదని, సమాజ సంస్కరణ, పర్యావరణ పరిరక్షణ, మూఢనమ్మకాల నిర్మూలన కోసం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. యువత కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని, సేవాలాల్ బోధించిన అహింస, సత్యం, క్రమశిక్షణను జీవితంలో ఆచరించాలని సూచించారు. జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న బంజారా భవన్ పనులు త్వరలో పూర్తి చేసి ప్రారంభిస్తామని తెలిపారు. గిరిజనుల కుల ధ్రువీకరణ పత్రాలు, అటవీ భూముల హక్కుల సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తామని చెప్పారు. జయంతి కార్యక్రమానికి మారుమూల తండాల ప్రజల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని, గ్రీవెన్స్ కౌంటర్ల ద్వారా ఫిర్యాదులు స్వీకరించి పరిష్కార చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. హైదరాబాద్లోని ట్యాంక్ బండ్పై సేవాలాల్ విగ్రహం, జిల్లా కేంద్రంలో బంజారా మ్యూజియం ఏర్పాటుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, బంజారా సంస్కృతి గొప్పదని, దాన్ని భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత గిరిజన ప్రజలపై ఉందని అన్నారు.

ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్య సేవల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కి ఐ టి డి ఏ ద్వారా చర్యలు చెప్పాడుతాం అన్నారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీకి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష ప్రజల వినతి మేరకు పట్టణంలో సేవాలాల్ చౌక్ ఏర్పాటుపై సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ తదితరులు కలిసి బంజారా నాయక్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా చేసిన బంజారా మహిళల సాంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. అంతకుముందు ఎంపీ జి.నగేష్, స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య, నేతలు జోగు రామన్న, రాథోడ్ బాపూరావ్, నరేష్ జాదవ్, అధికారులు అంబాజీ, సురేష్, పార్థసారథి, బంజారా సంఘాల ప్రతినిధులు, గిరిజన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి బీజేపీ నాయకులు హైదరాబాద్ లో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ని ప్రత్యేకంగా అభినందించారు.




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ బ్యూరో న్యూస్ జాతీయ స్థాయి బీజేపీ నాయకులు హైదరాబాద్ లో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ని ప్రత్యేకంగా అభినందించారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా రాష్ట్రంలోనే 21 మంది కౌన్సిలర్లను గెలిపించి విజయాన్ని సాధించినందుకు ఆయనను ప్రశంసించారు. ఆదిలాబాద్ పట్టణంలో పార్టీ బలోపేతానికి, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు, ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగిస్తూ విశ్వాసాన్ని పొందడంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ నాయకత్వం కీలక పాత్ర పోషించిందని నాయకులు తెలిపారు. ప్రజల ఆశీస్సులు, పార్టీ శ్రేణుల కృషి, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజల విశ్వాసం వల్లే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. ఇదే ఉత్సాహంతో ఆదిలాబాద్ సమగ్ర అభివృద్ధికి మరింత కృషి చేస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు.

# శివాజీ జయంతి ర్యాలీలకు పోలీసు అనుమతులు తప్పనిసరి.

**ర్యాలీలో డీజే లకు అనుమతి లేదు**

**జిల్లావ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ముందస్తు అనుమతులు తప్పనిసరి.**

**ర్యాలీలలో భయభ్రాంతులకు గురి చేసేలా తల్వార్లను కత్తులను ప్రదర్శించరాదు.**

**అనుమతులు లేకుండా బైక్ ర్యాలీలు చేయరాదు.**

**శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ర్యాలీలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్న సందర్భంగా ఎలాంటి ర్యాలీలకైనా సభలకైనా ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. శివాజీ జయంతి సందర్భంగా జిల్లావ్యాప్తంగా జరిగే ర్యాలీలకు తప్పనిసరిగా ముందస్తు అనుమతులను పొందాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా బైక్ ర్యాలీలు అనుమతులు లేకుండా చేయరాదని సూచించారు. పట్టణంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండడానికి, ముందస్తు చర్యలు చేపట్టడానికి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు. ముఖ్యంగా ర్యాలీలలో డీజేలకు అనుమతి లేదని తెలిపారు. శబ్ద కాలుష్యం కలగకుండా అధిక శబ్దం వల్ల ప్రమాదాలు సంభవించకుండా డీజే లు నిర్వహించరాదన్నారు. అదేవిధంగా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా తల్వార్లతో, కత్తులతో ప్రదర్శనలు చేయరాదని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కత్తులతో తలవార్లతో సోషల్ మీడియా నందు పోస్టులు పెడుతూ వాట్సఅప్ నందు స్టేటస్ గా ఉంచుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే చర్యలు తప్పమన్నారు. ర్యాలీలలో రంగురంగుల పేపర్లు వచ్చే యంత్రాలకు, హోలీ రంగులకు అనుమతులు లేవని తెలిపారు. అనుమతులు తీసుకొని ర్యాలీలు నిర్వహించే మార్గంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టడానికి ముందస్తు అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేశారు. ర్యాలీలలో ఇతర మతాలను కించపరిచేలా స్లోగన్లు చేయడం చట్టరీత్యా నేరంగా పరిగణించబడుతుందని తెలిపారు.

## త్రైమాసికానికి సంబంధించి పారామీటర్లు 'టర్న్ అరౌండ్ ప్లాన్' పురోగతిపై నిర్ణీత లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని, పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్, డిఎల్ఈసి చైర్మన్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు.




సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా



సమావేశానికి హాజరైన ఉమ్మడి జిల్లా అధికారులు

అమృత్ తెలంగాణ ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో న్యూస్ త్రైమాసికానికి సంబంధించి పారామీటర్లు 'టర్న్ అరౌండ్ ప్లాన్' పురోగతిపై నిర్ణీత లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని, పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్, డిఎల్ఈసి చైర్మన్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. 9వ జిల్లా స్థాయి సాధికారత కమిటీ, జిల్లా స్థాయి పర్యవేక్షణ సమీక్షా కమిటీ సమావేశాలు నిర్వహించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులకు సంబంధించిన నియామకాలు, కారుణ్య నియామకాలు, గ్రాట్యుటీ మంజూరు, ఉద్యోగుల పే-ఫిక్సేషన్, ఇతర అంశాలపై ఆయన సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, డిఎల్ఈసి చైర్మన్ మాట్లాడుతూ, డిసెంబర్ 31, 2025తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి పారామీటర్లు 'టర్న్ అరౌండ్ ప్లాన్' పురోగతిపై నిర్ణీత లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి సూచికలలో పురోగతి సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని, టెండర్లు, క్షేత్రస్థాయి పనుల పర్యవేక్షణలో ఏమరపాటు ఉండకూడదని స్పష్టం చేశారు. నిర్దేశించిన పారామీటర్ల ప్రకారం ప్రతి విభాగం తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని ఆయన సూచించారు. వివిధ ప్యాక్స్ పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది బదిలీ విజ్ఞప్తులపై సుదీర్ఘంగా చర్చించి పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని, ఆయా ప్యాక్స్ పరిధిలోని స్టాఫ్ అసిస్టెంట్ల బదిలీలు, ప్యాక్స్ కార్యదర్శుల సర్వీసు వ్యవహారాలపై సమీక్షించి, గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు తీరును ఈ సందర్భంగా పరిశీలించి, పెండింగ్లో ఉన్న అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాదు, ఆసిఫాబాదు

జిల్లా సహకార అధికారి మోహన్, మంచిర్యాల జిల్లా సహకార అధికారి ఎం.సత్యనారాయణ, నిర్మల్ జిల్లా సహకార అధికారి జె. నర్సయ్య, డిడిఎం నాబార్డ్ అబ్దుల్ రావూఫ్, వీరభద్రుడు, ఇన్-ఛార్జ్ సీఈఓ సిహెచ్. రవి, జిఎం ఇ. సూర్య ప్రకాష్, డిజిఎం టి.వెంకటేశ్వర స్వామి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గంధమల్ల రిజర్వాయర్ తో తీరనున్న నీటి ఎద్దడి



ఆలేరు టౌను :అమృత్ తెలంగాణ: గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం పనులతో ఆలేరు నియోజకవర్గంలోని ఆలేరు, రాజపేట, తుర్కపల్లి మండలంలోని గ్రామాలు గుండాల, మోట కొండూరు, ఆత్మకూరు, మండలాలలోని గ్రామాలతో పాటు మోత్కూర్ లోని గ్రామాలు కూడా నీటి ఎద్దడి తొలగనుంది.

త్వరలోనే పనులు ప్రారంభించేందుకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బిర్లా ఐలయ్య వడివడిగా అడుగులు వేస్తున్నారు. రిజర్వాయర్ నిర్మాణ విషయంలో నిపుణులను సంప్రదించి, గ్రామాలకు ముప్పు కలగకుండా, 4.28 టిఎంసీలు ఉన్న సామర్థ్యాన్ని తగ్గిస్తూ, 1, 41 టీఎంసీలకి తగ్గిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రిజర్వాయర్ నిర్మాణ పనులకు 555, 55 కోట్లతో అనుమతులు మంజూరు చేశారు.

గంధమల్ల రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన రైతులకు చెక్కులని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చైతన్య మహేందర్ రెడ్డి తో కలిసి గంధమల్ల రిజర్వాయర్లో భూములు

కోల్పోయిన రైతులకు, జిల్లా సమీకృత కలెక్టరేట్లో,భూ నిర్వాసితులకు జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆర్డీవో కృష్ణారెడ్డి సమక్షంలో చెక్కులు పంపిణీ చేశారు.

2017 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం మొదటగా 9.36 టీఎంసీల సామర్థ్యంతో, భూసేకరణ, నిర్మాణ పనుల ప్రక్రియను ప్రారంభించింది. పెద్ద ఎత్తున భూసేకరణ చేయాల్సి వచ్చింది. భూసేకరణలో వచ్చిన సమస్యల దృష్ట్యా 4, 28 టీఎంసీలకు కుదించారు.

రైతుల నుండి వ్యతిరేకత వచ్చిన దృష్ట్యా ప్రభుత్వ మారడంతో గ్రామాల ప్రజల,బాధితుల సూచన, కోరిక మేరకు రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పనులు ప్రారంభించేందుకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి దఫాలుగా సమావేశాలు నిర్వహించి పనులు తొందరగా ప్రారంభించేందుకు కసరత్తు చేశారు.

భూములు కోల్పోతున్న బాధిత రైతులకు అయినా నష్టపరిహారం చెల్లింపులు ప్రక్రియ పూర్తిస్థాయిలో ప్రభుత్వం సిద్ధం అవ్వడంతో త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి.

రిజర్వాయర్ నిర్మాణ పనులు పూర్తి చేసి ఆలేర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందించి నియోజకవర్గన్ని పచ్చటి పంట పొలాలతో సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముందుకు సాగుతున్నారు.

# భైంసాలో ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి

ప్రతీ ఫిర్యాదు పై తక్షణ స్పందన బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భైంసా సబ్డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 7 మంది అర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర:

ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ గారు చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష:

ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

# పురుగులన్నం మాకొద్దంటూ రోడ్డెక్కిన విద్యార్థినిలు

ప్రతినిత్యం పురుగుల అన్నంతో.. అవస్థలు పడుతున్న విద్యార్థులు.
పలుమార్లు ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం..
ప్రమాదకర గోడ దూకి మరి శ్రీశైలం బి హైదరాబాద్ జాతీయ రహదారిపై ధర్నా..
సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అధికారుల హామీతో విరమించిన ధర్నా



వెల్దండ :అమృత్ తెలంగాణ: ప్రతినిత్యం పురుగుల అన్నం తినలేక.. ఖాళీ కడుపుతో పస్తులు ఉండలేక నిత్యం అవస్థలు పడుతున్నామంటూ నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు రోడ్డెక్కి జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో చేసిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. వెల్దండ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో గత కొన్ని రోజులుగా అన్నంలో పురుగులు వస్తున్నాయంటూ విద్యార్థులు వసతి గృహ ప్రహరీ ప్రమాదకరంగా ఉన్న గోడను దూకి మరి సమీపంలోని శ్రీశైలం- హైదరాబాద్ జాతీయ రహదారి పైకి పరిగెత్తి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుపై ధర్నా రాస్తారోకో నిర్వహిస్తున్న విద్యార్థులకు మద్దతుగా స్థానిక నాయకులు సైతం ధర్నాలో పాల్గొని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ.. అన్నంలో పురుగులు వస్తున్నాయని ప్రిన్సిపల్ కు పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందించకుండ పరుష పదజాలంతో మానసిక వేదనకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెల ఏదో ఒక కార్యక్రమం పేరిట డొనేషన్లు అడుగుతుంటే తల్లిదండ్రులను అడగలేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. పేదలను కాబట్టే ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్నామని డొనేషన్లు అడుగుతే ఎక్కడి నుంచి తీసుకురావాలని మీడియా ద్వారా ప్రిన్సిపల్ ను ప్రశ్నించారు. వసతి గృహాలలో ఏదైనా విద్యార్థులు మాత్రమే చదువుతారని ప్రభుత్వం,

ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ వసతి గృహాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు కృషి చేయాలని కోరారు.

సంఘటన స్థలానికి చేరుకున్న వెల్దండ ఎస్ఐ కురుమూర్తి , తహసిల్దార్ కార్తీక్ కుమారులు విద్యార్థులతో మాట్లాడి ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి విద్యార్థినుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ధర్నాలు నిర్వహించారు. శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి కావడంతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోవడంతో కొంత సమయం ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

# జేఈఈ -- అడ్వాన్స్ లో ఏకలవ్య విద్యార్థుల హవా




వెల్దండ : అమృత్ తెలంగాణ: జేఈఈ మెయిన్ - 2026 మొదటి విడత పరీక్ష ఫలితాల్లో తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ కల్వకుర్తి కి చెందిన విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించారు. జేఈఈ (అడ్వాన్స్ డ్ ) పరీక్షలో ఫలితాలలో 10 మంది విద్యార్థులు అర్హత సాధించారని ప్రిన్సిపాల్ సుమన్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కోడం భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ప్రతిభ సాధించారు .కొర్ర సాయి చరణ్ 84.62 పర్సంటైల్, ఇస్లావత్ రాజశేఖర్ 78.66, కేతావత్ మోహన్ 78.29, ముడావత్ గణేష్ 75.26 లతోపాటి 10 మంది జేఈఈ (అడ్వాన్స్ డ్ ) మెయిన్స్ లో విద్యార్థులు అర్హత సాధించారు .

సిటీ సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

# ఎమ్మెల్యేను కలిసిన దోర్నాల భరద్వాజ్ నేత



చండూరు :అమృత్ తెలంగాణ: హైదరాబాద్ లోని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దోర్నాల భరద్వాజ్ నేత బుధవారం తన పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యేని కలిసి వారి నివాసంలో కేకు కటింగ్ చేసి ఆశీర్వాదం పొందారు. పలువురు నాయకులు యువకులు జన్మదిన శుభాకాంక్షలు వారికి తెలియజేశారు. కలిసిన వారిలో దోర్నాల శ్రవణ్, నామని రాజశేఖర్, పెదగని నరేందర్, పున్న శివ,చిలువేరు వేణు, మొద్దు నవీన్, మాధగని దామోదర్, కమ్మం రాంబాబు, ఎర్ర కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# పిట్ట గోడ ఎక్కిన మస్త్ మస్త్ జవానీ



మరోవైపు అనన్యకు యూత్ లో ఉన్న క్రేజ్ దృష్ట్యా పాపులర్ బ్రాండ్స్ తన వెంట క్యూ కడుతున్నాయి. ఇప్పటికే పలు బ్రాండ్స్ కి అనన్య ప్రచారం చేస్తోంది. అందానికి అందం ప్రతిభతో యువతరం హృదయాలను గెలుచుకున్న బ్యూటీ అనన్య పాండే. బాలీవుడ్ లో నటవారసురాలిగా ఆరంగేట్రం చేసినా ఒక్కో సినిమాతో నటిగా పరిణతి చెందుతూ ఇప్పుడు సౌత్ లోను ఫాలోవర్స్ ని సంపాదించుకుంది. దేవరకొండ సరసన పాన్ ఇండియన్ మూవీ ఫ్లాపైనా కానీ, అనన్యకు క్రేజ్ తగ్గలేదు. సౌత్ నుంచి ఈ బ్యూటీని మరిన్ని ఆఫర్లు వరించనున్నాయి.. కానీ దానికి కొంత సమయం పట్టొచ్చు. మరోవైపు అనన్యకు యూత్ లో ఉన్న క్రేజ్ దృష్ట్యా పాపులర్ బ్రాండ్స్ తన వెంట క్యూ కడుతున్నాయి. ఇప్పటికే పలు బ్రాండ్స్ కి అనన్య ప్రచారం చేస్తోంది. ఏడాది ప్రచారానికి కోటి పైగా అందుకుంటోందని సమాచారం. ఇప్పుడు అలాంటి ఒక బ్రాండ్ ప్రచారంలో భాగంగా పిట్టగోడ ఎక్కి ఫోజులిచ్చింది. టైట్ ట్రాక్ ధరించి పిట్టగోడపై ఈ సన్నజాజి ఇచ్చిన ఫోజ్ ఇప్పుడు ఇంటర్నెట్ లో గుబులు రేపుతోంది. అనన్య ఫ్యాన్స్ ఈ ఫోటోగ్రాఫ్ ని వైరల్ గా షేర్ చేస్తున్నారు. అయ్యేదెప్పుడు బాస్! బ్రింజాల్ ట్రాక్ లో అనన్య ఒంపు సొంపులు ఒక రేంజులో ఎలివేట్ అయ్యాయంటే బోయ్స్ కితాబిచ్చేస్తున్నారు. ఇక కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ఇటీవలే విడుదలైన కేసరి చాప్టర్ 2లో అనన్య పాండే నటనకు మంచి పేరొచ్చింది. బ్రిటీషర్ల పాలనలో జలియన్ వాలాబాగ్ దురంతం అనంతరం జరిగిన కోర్ట్ రూమ్ సన్నివేశాల్ని ఈ సినిమాలో అద్భుతంగా చూపించారని ప్రశంసలు కురుస్తున్నాయి. కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ ఈ సినిమాని వీక్షించి ఇప్పుడు రివ్యూ ఇవ్వడం ఆసక్తి ని కలిగిస్తోంది. అక్షయ్ కుమార్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రను పోషించారు.

# థై స్లిట్ గౌనులో నటి -క్లూజివ్ భంగిమ

మంచు కాంపౌండ్ సినిమా మోసగాడులో నటించింది రూహీ సింగ్. బాలీవుడ్ టు టాలీవుడ్ ఈ భామ కాంటాక్ట్స్ ని మెయింటెయిన్ చేస్తోంది. మంచు కాంపౌండ్ సినిమా మోసగాడులో నటించింది రూహీ సింగ్. బాలీవుడ్ టు టాలీవుడ్ ఈ భామ కాంటాక్ట్స్ ని మెయింటెయిన్ చేస్తోంది. కానీ రూహీ మోడలింగ్ లో రాణించినంతగా సినిమాలతో రాణించలేదన్నది వాస్తవం. కింగ్ ఫిషర్ క్యాలెండర్ గర్ల్ గా ఫోటోషూట్లతో పాపులరైన రూహీ, ఆ తర్వాత బాలీవుడ్ లో మాధుర్ భండార్కర్ అటుపై వరస చిత్రాల్లో నటించింది. కానీ ఏవీ ఆశించిన సక్సెస్ ని ఇవ్వలేదు. .అయ్యేదెప్పుడు బాస్! చాలా కాలం తర్వాత టాలీవుడ్ లో మోసగాడు చిత్రంతో అడుగుపెట్టింది. రూహీ ఇప్పటికీ హిందీ, తెలుగు చిత్రాల్లో నటించాలని కలలు కంటోంది. కానీ ఆశించిన అవకాశాలేవీ వరించలేదు. రూహీ వెబ్ సిరీస్ లు, మ్యూజిక్ ఆల్బమ్స్ లోను నటించింది. కానీ ఇటీవల ఈ అవకాశాలు కూడా లేవు. ప్రస్తుతానికి మోడలింగ్ అసైన్ మెంట్స్ తో కాలం నెట్టుకొస్తున్న ఈ బ్యూటీ ఇన్ స్టా అభిమానులకు నిరంతర ట్రీట్ ని కొనసాగిస్తోంది. తాజాగా రూహీ రెడ్ హాలి లుక్ ఇంటర్నెట్‌లో వైరల్ గా మారింది. థై స్లిట్ ఫ్రాక్ లో రూహీ



రకరకాల భంగిమల్లో చెలరేగిపోయింది. తాజా ఫోటోషూట్ లో ఎక్స్ క్లూజివ్ థై స్లిట్ ఎలివేషన్ కి చెందిన ఫోటోగ్రాఫ్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ గా మారింది. అందాల రూహీ ఈ భంగిమలో చాలా హాలి గా, స్పెషల్ గా ఉందంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. రూహీ 2023లో సోషల్ కరెన్సీ అనే వెబ్ సిరీస్ లో నటించింది. ఆ తర్వాత కొత్త ప్రాజెక్ట్ గురించిన ఎలాంటి సమాచారం రాలేదు.

# కథ విన్నప్పుడే ఆ విషయం ఫిక్సయ్యా

అయితే హిట్3 సినిమా మొదటి సీన్ నుంచి వయొలెన్స్ గా ఉండదని, అవసరమైన చోట మాత్రమే ఇందులో యాక్షన్ ఉంటుందని, కెజిఎఫ్ సినిమాలకు హిట్3 సినిమాకు చాలా తేడా ఉందని చెప్పింది. కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాలతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ శ్రీనిధి శెట్టి. కెజిఎఫ్1, కెజిఎఫ్2 సినిమాలతో మంచి ఫాలోయింగ్ సంపాదించిన శ్రీనిధి ఇప్పుడు టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తోంది. నేచురల్ స్టార్ నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన హిట్: ది థర్డ్ కేస్ సినిమాలో శ్రీనిధి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో శ్రీనిధి మీడియాతో మాట్లాడి పలు విషయాలను షేర్ చేసుకుంది. .అయ్యేదెప్పుడు బాస్! కెజిఎఫ్, కెజిఎఫ్2, ఇప్పుడు హిట్3 మూడూ సినిమాలూ హింసతో కూడుకున్నవేనని, కానీ తాను మాత్రం చాలా సాఫ్ట్ అని, వయొలెన్స్ ను తాను వద్దనుకున్నా, వయొలెన్స్ తనను వద్దనుకోవడం లేదని, అయితే హిట్3 సినిమా మొదటి సీన్ నుంచి వయొలెన్స్ గా ఉండదని,



అవసరమైన చోట మాత్రమే ఇందులో యాక్షన్ ఉంటుందని, కెజిఎఫ్ సినిమాలకు హిట్3 సినిమాకు చాలా తేడా ఉందని చెప్పింది. ఈ సినిమా కథ విన్నప్పుడే యాక్షన్ సినిమా అని అర్థమైందని, అప్పుడే ఈ సినిమాకు ఏ సర్టిఫికేట్ వస్తుందని అర్థమైందని, ఈ విషయంలో నానితో ఏ సర్టిఫికేట్ మూవీ చేయడానికి నీకు 16 ఏళ్లు పట్టింది కానీ నేను నాలుగో సినిమాతోనే ఈ ఫీట్ ను సాధించానని చెప్తుంటానని శ్రీనిధి తెలిపింది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# చీరలో అయేషా అందం..



ఈ స్టిల్ మామూలుగా లేదు ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఇప్పుడు టాలీవుడ్ లో గట్టిగా వినిపిస్తోన్న పేరు అయేషా ఖాన్. ఒక్క ఐటెం సాంగ్ తో టాలీవుడ్ లో విపరీతమైన క్రేజ్ ని ఈ బ్యూటీ సొంతం చేసుకుంది. మోడల్ గా, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యూన్సర్ గా కెరియర్ స్టార్ట్ చేసిన అయేషా ఖాన్ హిందీలో ఓ ఆల్బం సాంగ్ లో నటించింది. ముఖచిత్రం మూవీతో టాలీవుడ్ లోకి హీరోయిన్ గా అడుగుపెట్టింది. ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఈ పాత్రకి మంచి గుర్తింపు వచ్చింది. విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీలో ఐటెం సాంగ్ తో ఒక్కసారిగా అయేషా ఖాన్ అందరి కళ్ళు తనవైపు తిరిగేలా చేసుకుంది. ఆ సాంగ్ లో ప్రస్తుతం సోషల్ లో విపరీతంగా ట్రెండింగ్ అవుతోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com